# పాప మిగిలిపోయింది

సి. రవీంద్రనాథ్

## గది అంతా చీకటి ఆవరించి ఉంది

పక్క మీద పద్మజ పవ్వళించి ఉంది పక్కనున్న ట్రాన్సిస్టర్ ఆన్ వేసి ఉంది. ఏదో సంగీతాన్ని వింటూ ఉంది. అంతలోనే ఎవరో క్రొత్త వ్యక్తి తలుపు తటుతున్నట్లు శబ్దం వినిపించింది. "ఎవరండి.... ఎవరండీ..." అన్న కేకలు పద్మజ నిద్రను చెదరగొట్టింది.

పద్మజ బలవంతంగా లేస్తూ ట్రాన్సిస్టర్ ఆఫ్ వేసి మెల్లిగా వెళ్ళి తలుపు తెరిచింది. గంభీరంగా ఉన్న ఆ వ్యక్తిని చూడగానే ఉలిక్కిపడి వెనుకకు తిరిగింది.

"ఎవరు కావాలి?..." ఆశ్చర్యంగా అడిగింది.

"పద్మజ కావాలి"

"ఎందుకండి..."

"క్షమించండి. ముందు ఆమెను పిలుస్తారా?..."

చేతిలో ఉత్తరాన్ని పట్టుకొని మరొక్కసారి ఆమె అడ్రసు చూచాడు.

"ఇంత రాత్రి ఆమెతో పని ఏముంది?" అప్పటికే ఒళ్ళు చమట పట్టింది. 'ఆమెతో అర్జంటుగా ఒక ముఖ్యవిషయం చెప్పాలి" ఆతృతతో దీనంగా అడిగాడు.




"ఆమె...నే...నే..." అంటూ గాబరాగా అంది.

"మీరే...నా...!!" అంటు ఆమె సౌంద ర్యాన్ని ఒక క్షణం రెప్పవేయకుండ చూశాడు.

"ఇప్పుడైన త్వరగా చెప్పుతారా?" గుండె నిబ్బరం చేసుకొని అడిగింది.

"అ... చెప్తాతాను. నా పేరు రాజు, డాక్టర్ని. శ్రీధర్ నా స్నేహితుడు. అన్నట్టు శ్రీధర్ ఈ ఉత్తరం మీకివ్వమని యిచ్చాడండి" అంటు చేతికిచ్చాడు. క్షణం పాటు ఉక్కిరి బిక్కిరై "దయచేసి లోపలికి రండి" సోఫా చూపింది. అతడు తిన్నగా వచ్చి సోఫాలో కూర్చున్నాడు.

ఆమె గాభరాగా ఉత్తరాన్ని చదవటం ప్రారంభించింది.

"మిస్ పద్మజ"

ఒక శుభ సమయాన్ని యిద్దరం కలుసుకున్నాం. కలవనటువంటి కలయిక కలిసింది కనుకనే అందులో అనురాగం ఆనందం ఉందని తెలుసుకొన్నాం.

నీ అమృత హృదయంలో విరుమొగ్గలు వికసింపజేశాను. ప్రతి మొగ్గలోను మధుర ప్రేమను వెదజల్లాను. నీవే నా హృదయదేవతవని ఆశా — సౌధాలను నిర్మించుకున్నాను. కాని,—మన పవిత్ర ప్రేమ శిలారూపం దాలుస్తుందని మన ఆశయాలు చివరికి అడుగున పడిపోతాయని కలలో కూడ అనుకోలేదు. నీ యిల్లు వదిలిన నాటి నుంచి జరిగింది క్లుప్తంగా వ్రాస్తున్నా—

ఆనాటి రాత్రి నా చెల్లాయ్ కి ప్రమాదం ఉంద

ని అర్జంటుగా పిలిపించాడు మా మేనమామయ్య. మోసంతో నాకు నచ్చని తన కూతుర్నిచ్చి బలవంతంగా పెండ్లి వేశాడు. ఇదంతా ఎట్లా జరిగిందో నాకే తెలియదు. అంతా మాయగా జరిగింది. నన్ను పూర్తిగా మత్తులో ముంచాడు. ఆ మత్తులో ంచి తేరుకోగానే పెండ్లి అయిపోయిందనే వార్త వినేసరికి నా గుండెల్లో పిస్తోలు గుండు వేసినట్లు అయింది.

స్పృహ తప్పి పడిపోయాను. ఆ పెండ్లిని ఆపే శక్తి నాలో లేకపోయింది.

ఒంటరిగా ఏమి వేయడానికి వేతగాగ ఆవేశంతో, అక్కడ్నుంచి పారిపోయి వస్తున్నప్పుడు దారిలో ఆక్సిడెంటు జరిగింది. ఆ తరువాత ఇంకేమైందో నాకు తెలియదు. నా వెంట డాక్టరు రాజా ఉన్నారు. అన్ని విషయాలు చెప్పాను. నా ప్రాణాలు పోతే బాగుండుననిపించింది. నన్ను క్షమించు పద్మజ... క్షమించు వేయరాని ద్రోహం వేశాను. పవిత్రమైన నీ హృదయాన్ని గాయపరిచాను. బలవంతంగా జరిగిన వివాహం, ఇష్టంలేని యిల్లాలు— నా జీవితంలో సుఖశాంతులుయివ్వవు. విధివ్రాతకు దూరమై అపనిందల పాలు వేసినా నీకు తీరని ద్రోహం వెశాను. యిహ ఈ జన్మలో నీ ముఖంకేసి ధైర్యంగా చూచే తాహతు నాకు లేదు. నిన్ను వీడి నేను బ్రతకలేను! నన్ను మరిచిపో.... ప్లీజ్!! మరిచిపో!!!

ఇట్లు భగ్న ప్రేమికుడు,
శ్రీధర్.

ఉత్తరాన్ని చదువుతున్న పద్మజ హృదయం అగ్నిపర్వతం వలె కంపించి పోయింది. ఆ భంగిమలో ఆమెను చూడగానే రాజా క్షణంపాటు నిశ్చేష్టుడై నిల్చుండి పోయాడు.

◆ ◆ ◆ ◆

**నీ అమృత హృదయంలో**

**చిరుమొగ్గలు వికసింపచేశాను.**

"నా శ్రీధర్ ఎక్కడున్నాడో చూపించండి?" అంటు చేతిలో ఉన్న ఉత్తరాన్ని నేలమీదికి విసిరింది. "ప్లీజ్ త్వరగా శ్రీధర్ని చూపించండి?" అంటు ఆయన చేతులు పట్టుకుని వెక్కి వెక్కి యేడ్వసాగింది. బాధాపూరిత కంఠస్వరంతో ప్రాధేయపడుతున్న ఆమెను చూస్తూ—

"ఇంకెక్కడి శ్రీధర్!... ...... పోయాడు!"

నిజాన్ని దాచలేక గద్గద స్వరంతో కన్నీళ్ళు విడుస్తు శిలా ప్రతిమలా నిల్చుండిపోయాడు.

ఆ మాటలు విన్న పద్మజ, పెద్దగా అరుస్తు నేలకు ఒరిగినది. తిరిగి లేవలేదు. డాక్టర్ని వెర్రిగా చూస్తూ కళ్ళు తేలేసి మూర్ఛ పోయింది. ఆమె కళ్ళను చల్లనీళ్ళతో కడిగాడు. కాని తేరికొనలేదు. ఆమె గర్భవతి. భయాందోళనలో ఆమెను లేవతీసి వెంటనే దగ్గరిలో ఉన్న మెటర్నిటి హాస్పటిల్ కి టాక్సీలో తీసికెళ్ళాడు.

లేడి డాక్టర్ల ద్వారా డెలివరి రూమ్ కి తీసికెళ్ళిన పద్మజ డెలివరీ కష్టం అవటంతో కొద్ది సేపటికి ఆడ పిల్లను కని అకస్మాత్తుగా గుండె పోటుతో చనిపోయిందనే వార్త వినేసరికి ఆయన గుండె అగ్నిపర్వతంలా బ్రద్దలైంది. శరీరంలోని కండరాలన్నీ ముద్దకట్టినట్లు అయింది.

ఆమెకు పుట్టిన లేత గులాబి వంట అందాల పాపను ఎత్తుకుని ఒక్కసారి — పద్మజా... అంటు పెద్దగా అరిచాడు. ఆ ధ్వనికి పసిపాప హృదయం కంపించి కెవ్వున ఏడ్చింది.

●

## ■ విద్యార్థి దశ నుండి

సి.రవీంద్రనాథ్ మంచి రచయిత. యువకులకు స్ఫురదాయకమైన మహిళల అభ్యున్నతిని వాటి చెప్పే ఎన్నో రచనలు కవితలు వీరి కలం నుండి జాలువారాయి. కేవలం రచనల పట్లే తమ దృష్టిని కేంద్రీకరించకుండా మంచి వైవిధ్యమున్న కథలను ఎంపిక వేసి ఇప్పటి వరకూ ఎన్నో వ్రాశారు. ప్రస్తుతం వీరు నేషనల్ ఇన్స్యూరెన్స్ సికింద్రాబాద్ తార్ నాకా శాఖకు బ్రాంచి మేనేజరు

జననం 1953. చదువు బి.కాం. మార్కెటింగ్ మేనేజ్ మెంట్ లో పి.జి.డిప్లొమో. 1974 నుంచి 78 వరకు ఆల్ ఇండియా రేడియోలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనివేస్తూ, యువకుల సంఘ సేవా తదితర అంశాలపై ఎన్నో కార్యక్రమాలను రూపొందించి నటించారు. అదే విధంగా నాటిక, నాటకాలను, ఫీచర్ లను, స్వయంగా వ్రాసి దర్శకత్వం ఆలిండియా రేడియో తరపున వహించారు. ఇవే కాకుండా వీరు సంఘ సేవా దృక్పధంతో భావంతో అనేక సంఘ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు.

స్టూడెంట్స్ ఇన్ఫర్మేషన్ సంస్థకు వీరు స్థాపక సభ్యులు, ఉపాధ్యక్షులుగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల విద్యార్థులు స్థాపించిన ఒకేషనల్ గైడెన్ సెల (75–81) వరకు వీరు స్థాపక సభ్యులుగా ఉన్నారు. అదే విధంగా మంచి ప్రతిభవున్న అట్టడుగు స్థాయిలో ఉన్న విద్యార్థుల అభ్యున్నతి కోసం 74–78 మధ్య కాలంలో అనేక సెమినార్ లను, కాన్ఫరెన్స్ లను, వర్క్ షాపులను నిర్వహించారు. 76–78 మధ్య కాలంలో వీరు స్టూడెంట్ మీడియా అనే పత్రికకు గౌరవ సంపాదకులుగా పనిచేసారు. ఈ పత్రిక విద్యార్థుల అభ్యున్నతికై ఏర్పడిన పత్రిక. అదే విధంగా ఈ పత్రికకు ఆరుగురు వైస్ ఛాన్స్ లర్లు చీఫ్ పాట్నర్ లుగా ఉండటం విశేషం.

కాలేజీ స్థాయిలో స్టూడెంట్ కౌన్సిల్ కి ప్రధాన కార్యదర్శిగా, డిగ్రీ కాలేజి స్థాయిలో వైస్ ఛైర్మన్ గా, విశ్వవిద్యాలయాల స్థాయిలో స్టూడెంట్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్ కి వైస్ ఛైర్మన్ గా ఉన్నారు. చదవడం, వ్రాయడం, సంగీతం వినడం, ప్రయాణించడం, సంఘ సేవచేయడం వీరి హాబీలు.

మదర్ థెరిసాను సత్కరిస్తున్న శ్రీ రవీంద్రనాథ్, శాసనసభ్యురాలు మేరిరవీంద్రనాథ్ ▼

